www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

సోమవారం 25, ఆగస్టు 2025 | పేజీలు: 04



3

## సురవరం భౌతికకాయానికి ఘన నివాళులు

# పేదల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం

## అభివృద్ధి, సంక్షేమ పథకాలే ప్రభుత్వ లక్ష్యం

- అమ్రాబాద్‌లో మంత్రి, ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన
- మంత్రికి ఘన స్వాగతం పలికిన పార్టీ శ్రేణులు, ప్రజలు
- నల్లమల్లలో పలు అభివృద్ధి కార్యక్రమాలు, శంకుస్థాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ, మంత్రి సీతక్క



ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి,
(నేటి ఫోకస్‌న్యూస్/చారకొండ వెంకటేష్)-ఆగస్టు 24:


**పేదల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు ఉంటుందని,** అభివృద్ధి సంక్షేమ పథకాలే ప్రభుత్వ ధ్యేయం అంటూ తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. ఆదివారం నల్లమల్ల అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్‌లోని అమ్రాబాద్ మండల పరిధిలో ఉన్న పలు గ్రామాలకు తిరిగి అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేపట్టారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కతో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ నల్లమల్ల అమ్రాబాద్ మండల పరిధిలోని పలు గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు, శంకుస్థాపనలు చేపట్టారు. నల్లమల్ల ప్రాంతానికి మంత్రి సీతక్క వస్తుండడం పట్ల పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు, ప్రజలు శాలువలు కప్పి ఘన స్వాగతం పలికారు. మండల పరిధిలోని జంగం రెడ్డి పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించినటువంటి గ్రామ పంచాయతీ మిగతా 2లో..











# పేదల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం

(మొదటిపేజీ తరువాయి..)

భవనానికి మంత్రి భూమి పూజ చేశారు. అదేవిధంగా గ్రామంలో ఈజిఎస్ నిధులు రూ.20 లక్షల తో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనం నిర్మాణం పనులకు శిలాఫలకాన్ని ఆవిష్కరించిన అనంతరం భూమి పూజ చేయడం జరిగింది. అదేవిధంగా మొల్కమామిడి గ్రామంలో రూ. 12 లక్షల వ్యయంతో నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగింది. ముందుగా గ్రామ పరిధిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.... రాష్ట్రవ్యాప్తంగా తెల్ల రేషన్ కార్డులు మంజూరు ద్వారా ప్రతి నిరుపేద కుటుంబానికి ఆహార భద్రత కార్డులను కల్పించామన్నారు. గత దశాబ్దాలుగా ప్రజలు ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డులను సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందజేస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు. నూతనంగా వచ్చిన రేషన్ కార్డులపై సన్న బియ్యం అందజేయడం ద్వారా పేదలకు నాణ్యమైన ఆహారం అందుతుందని పేర్కొన్నారు. నూతనంగా ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల పక్షాన నిలబడుతుందని ప్రజలకు సూచించారు. తెల్ల రేషన్ కార్డులతో పాటు ఇతర సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా చర్యలు మన ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. అచ్చంపేట నియోజకవర్గ సంపూర్ణ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపెట్టవేసిందని గుర్తు చేశారు. పేద ప్రజల కోసం ఇందిరమ్మ ఇల్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ షాపుల ద్వారా లబ్ధిదారులకు సన్న బియ్యం తో పాటు మరెన్నో సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందజేస్తున్నామన్నారు.ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ.. అచ్చంపేట అభివృద్ధి కోసం నియోజకవర్గ ప్రజల వెంట ఉండి వారి సమస్యలు పరిష్కరించే విధంగా ముందుకు వెళ్తానన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అచ్చంపేట నియోజకవర్గ అభివృద్ధి కొరకై ప్రత్యేక దృష్టి పెట్టారని, అచ్చంపేటలో అన్ని విధాలుగా అభివృద్ధి పరిచే విధంగా ముందుకు వెళ్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా ప్రభుత్వం పై మీరంతా ఉండండి... అభివృద్ధి దిశగా ముందుకు పోయే బాధ్యత మా పైన పెట్టండి అంటూ ఎమ్మెల్యే అన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన మాటకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ముందుకెళుతుందన్నారు. నిరంతరం ప్రజల శ్రేయస్సు కోరుకునే కాంగ్రెస్ ప్రభుత్వం వైపు ప్రతిపక్ష పార్టీల నాయకులు సంక్షేమ పథకాలను చూసి పార్టీలోకి చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు, ఆయా గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.











# చెక్ డ్యాం లు సందర్శించిన బిఆర్ఎస్ నేతలు

### -మాజీ మంత్రి ముందుచూపుతోనే నేడు అలుగులు పారుతున్న చెక్ డ్యాములు





**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**
బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ముందుచూపుతోనే వాగులపై చెక్ డ్యాములు నిర్మించడం వల్ల నేడు అలుగులు పారుతున్నాయని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ నేతృత్వంలో ఆదివారం వనపర్తి మండలం చిట్యాల వాగు సమీపంలో ఉన్న మూడు చెక్ డ్యాములను సందర్శించి ఆనందం వ్యక్తం చేశారు. ఎండిన వాగులో నీళ్లను.. రైతుల కళ్ళల్లో ఆనందం నింపిన నీళ్ళ నిరంజన్ రెడ్డి కృషితోనే చిట్యాల వాగుపై ఏడు కోట్ల వ్యయంతో మూడు చెక్ డ్యాములు నిర్మించడం జరిగిందన్నారు. మళ్లీ మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వమే రావాలి.. నీళ్ల నిరంజన్ రెడ్డి గెలవాలి అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మండల పార్టీ అధ్యక్షులు మాణిక్యం, సింగిల్ విండో అధ్యక్షులు వెంకట్రావు, రఘువర్ధన్ రెడ్డి, చిట్యాల మాజీ సర్పంచ్ భాను ప్రకాష్ రావు, మాధవరెడ్డి, రవి ప్రకాష్ రెడ్డి, దేగ మహేశ్వర్ రెడ్డి, చిట్యాల రాము, ఫుల్ సింగ్ నాయక్, సుధాకర్, కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# అలుపెరుగని నాయకుడు కిషన్‌రెడ్డి

### -మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి



**ఫోకస్ న్యూస్ కౌడిపల్లి ఆగస్టు 24:**
స్వర్గీయ చిలుముల కిషన్ రెడ్డి రాజకీయ రంగ చురుగ్గా పనిచేస్తూ అలుపెరుగని నాయకునిగా పనిచేసిన వ్యక్తి స్వర్గీయ కిషన్ రెడ్డి అని, సేవలు మరువలేనివని మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రమైన కౌడిపల్లి లో కిషన్ రెడ్డి ఆరవ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. వర్ధంతికి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆంజనేయులు గౌడ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, చిలిపిచేడు మాజీ జెడ్పిటిసి శేష సాయి రెడ్డిలు స్మృతి వనంలో పూలమాలవేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ స్వర్గీయ కిషన్ రెడ్డి రాజకీయ జీవితంలో అత్యున్నత స్థానం సంపాదించి ప్రజలతో మమేకంగా ఉండి ప్రజల కోసం పనిచేస్తూ ఉండేవాడన్నారు. సిపిఐ పార్టీలో ఉన్నప్పుడు ప్రతి గ్రామంలో పేదల పక్షాన పోరాడిన వ్యక్తిగా పేరుగాంచారని తెలిపారు. ప్రతిక్షణం గ్రామీణుల కోసం తనవంతు కృషిగా పనిచేసే వ్యక్తి అని కొనియాడారు. నర్సాపూర్ నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ స్థాపించింది కిషన్ రెడ్డి అని తెలిపారు. కిషన్ రెడ్డి చేసిన సేవలను గుర్తు చేసుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలని అన్నారు. కిషన్ రెడ్డి జ్ఞాపకార్థం మండలంలోని కౌడిపల్లి భవన నిర్మాణ కార్మికులకు బోరు వేయించారు. ఈ కార్యక్రమంలో దుర్గారెడ్డి, చిన్నంరెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, బండారి గంగాధర్, కృష్ణ గౌడ్, చిరంజీవి, వెంకటేశం, శాకయ్య, మల్లేశం,వెంకటేశం గుప్తా తదితరులు మబ్బులు జక్కి. ఉన్నారు.

# ఖమ్మంలో ఐదు దశాబ్దాల మిత్రుల అపూర్వ కలయిక

**ఆత్మీయతను పంచుకున్న వైనం**

**మళ్ళీ,మళ్ళీ కలవాలని నిర్ణయం**

**కష్టసుఖాలు ,పరస్పర అభినందనలు**

**పిల్లాపాపల గురించి తెలుసుకొని ఆనందం**



**ఖమ్మం :** ఖమ్మంలో ఐదు దశాబ్దాల క్రితం కలిసి చదువుకొని వివిధ వృత్తుల్లో స్థిరపడి ,రిటైర్ అయిన ఎస్ అండ్ బిజి ఎం ఆర్ కళాశాల పూర్వవిద్యార్థుల అపూర్వ కలయిక ఆదివారం హొటల్ గ్రాండ్ గాయత్రిలో ఎంతో ఆహ్లాదకరంగా జరిగింది %ౌ%మిత్రులను కలిపేందుకు ఖమ్మంలో ఉన్న కొంతమంది పెద్దలు అనుకోని ఖమ్మంలో ఒక గెట్ టు గెదర్ ఏర్పాటు చేశారు %ౌ%50 సంవత్సరాల క్రితం కలిసి చదువు కున్న స్నేహితుల అడ్రెస్ లు సేకరించి ఎక్కడెక్కడో ఉన్న వారిని ఒక చోట కలిపే కార్యాచరణ రూపొందించుకున్నారు %ౌ%అందుకు అనుగుణంగా వారితోపాటు వారు సహధర్మచారిణులను కూడా ఆహ్వానించారు ..అందరు కలుసుకొని ఆత్మీయత పంచుకొని ఆనందంతో పరవశించి పోయారు ..వారి కష్టసుఖాలు పంచుకున్నారు %ౌ%పరస్పరం అభినందనలు తెలుపుకున్నారు %ౌ%పిల్లాపాపలు గురించి అడిగి తెలుసుకున్నారు %ౌ% ఆ ఆనంద క్షణాలు జీతంలో పరిచి పోలేనివని నిర్వాహకుల్లో ఒకరైన రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ సుదర్శన్ రావు తెలిపారు ..27 మంది పూర్వ విద్యార్థులతోపాటు వారి ధర్మపత్నులు మొత్తం 45 మంది ఉదయం 8:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సుమారు 9 నుంచి 10 గంటలవరకు కలిసి కబుర్లు చెప్పుకున్నారు %ౌ%గత తీపిగుర్తులు నెమరేసుకున్నారు %ౌ%మధుర క్షణాలు జ్ఞప్తికి తెచ్చుకున్నారు .. ఆడుకున్నారు పాడుకున్నారు మళ్ళీ ,మళ్ళీ కలవాలని నిర్ణయంచుకున్నారు ఒకరికొకరు అభినందించుకున్నారు పాత రోజులు గుర్తుకు తెచ్చుకొని మెమొంటోలు బహుకరించుకున్నారు పరస్పర అభివాదాలు , ఆలింగనాలూ ,ఒకటేమిటి చిన్న పిల్లల్లా మారిపోయారు ఇదో అద్భుతమైన అనుభూతి అనే అభిప్రాయాలూ వ్యక్తం అయ్యాయి.



# సురవరం సుధాకర్ రెడ్డి భౌతిక కాయానికి ఎమ్మెల్యే ఘన నివాళులు

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**
భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ మాజీ కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి భౌతిక కాయానికి ఎమ్మెల్యే మేఘారెడ్డి పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులర్పించారు. హైదరాబాద్ హిమాయత్ నగర్ లో గల మగ్దూం భవన్ లో ప్రజల సందర్శనార్థం ఉంచిన ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

# సీఎం పిఏ జైపాల్ రెడ్డి తండ్రి బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి సీతక్క

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ ఆగస్టు 24:**





తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వ్యక్తిగత సహాయకుడు (పిఏ) జైపాల్ రెడ్డి గారి తండ్రి నిన్న అకాల మరణం చెందడం పట్ల విషయం తెలుసుకున్న రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఆదివారం ఉప్పునుంతల మండలం తిరుమలపూర్ గ్రామంలో జయపాల్ రెడ్డి తండ్రి చనిపోవడంపై ఆ కుటుంబాన్ని మంత్రి పరామర్శించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తధానంతరం జైపాల్ రెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్ శివారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గిరిజనులకు ఇచ్చిన చేవెళ్ల డిక్లరేషన్ అమలు చేయాలి

**- తెలంగాణ రాష్ట్రంలో ఐదు మైదాన ,ఏజెన్సీలలో ఐటిడిఏ ఏర్పాట్లు చేయాలి...**

**- తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధర్మనాయక్....**




ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్, ఆగస్టు 24:

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు చేవెళ్లలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో దళిత గిరిజనులకు డిక్లరేషన్ ప్రకటన చేయడం జరిగిందని, ఆ డిక్లరేషన్ వెంటనే తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం ధర్మానాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని టీఎన్జీవో భవనంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా విస్తృత స్థాయి సమావేశం సంఘం అధ్యక్షుడు సభావత్ అశోక్ అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర అధ్యక్షుడు ధర్మానాయక్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో గిరిజనుల జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు 12 శాతానికి పెంచి ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో అమలు చేసి తీరుతామని ఇచ్చిన మాట ఏమైందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఈ సందర్భంగా ప్రశ్నించాడు. గిరిజనులు చదువుకుంటున్న ప్రతి ఒక్కరికి ఉన్నత విద్య అభ్యసించిన వారికి ప్రైవేటు విద్యాసంస్థల్లో, కంపెనీలలో రిజర్వేషన్లు అమలు చేసి తీరుతామని సీఎం ఆనాడు అన్నారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో దుకాణ ఆదివాసి ఎరుకుల సేవాలాల్ పేర్లతో కార్పొరేషన్లు ఏర్పాటు చేసి సంవత్సరానికి రూ.5000 కోట్లు కేటాయించి గిరిజన తండాలు, చెంచుగూడాలు, ఎరుకల పెంటల అభివృద్ధి కోసం దోహద పడతామని ఇచ్చిన హామీ ఇప్పటివరకు అమలు కానటువంటి పరిస్థితి ఉందని ఆయన ఎద్దేవా చేశారు. వెంటనే గిరిజనులకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ప్రత్యేక నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఐదు కొత్త ఐటీడీఏలు ఏర్పాటు చేసి తొమ్మిది సూపర్ స్పెషల్ హాస్పిటల్ నిర్మాణం చేపట్టి గిరిజనులకు అన్ని రకాల వైద్యాన్ని అందుబాటులో ఉంచుతామని చెప్పిన మాట నేటికీ ముటగానే మిగిలిందన్నారు. ఇప్పటివరకు ఇచ్చిన చెవెళ్ల హామీని అమలు చేసే దాంట్లో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యి, నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు. వెంటనే గిరిజనుల నిధుల కోసం ప్రత్యేక దృష్టి పెట్టి కేంద్రీకరించి గిరిజనుల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, లేనిచో రాపోయే కాలంలో పెద్ద ఎత్తున తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో అన్ని తెగల ప్రజలను సమయత్తం చేసే ఐక్యతతో ఉద్యమ పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

తెలంగాణ గిరిజన సంఘం గౌరవ అధ్యక్షుడు దేశా నాయక్ మాట్లాడుతూ..... గత ప్రభుత్వం తండాల అభివృద్ధి కోసం ప్రత్యేక పంచాయతీలు ఏర్పాటు చేసి రాజ్యాధికారం కల్పించిన నిధులు కేటాయించకపోవడంతో తండాల అభివృద్ధి పూర్తిగా కుంటూ పడిపోయిందని ప్రతి తండాలకు రూ.25 లక్షలు కేటాయిస్తానన్న హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసి తీరాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.



గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్ మాట్లాడుతూ.. ..గిరిజన విద్యార్థులు చదువుకుంటున్న కాలేజీలలో ఫీజు రియంబర్స్మెంట్ రాక హాస్టల్లో ఉండే పరిస్థితి లేదని ప్రభుత్వం బకాయిలు ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేసి గిరిజన విద్యార్థులకు చదువుకు దోహదపడాలని కోరారు. విద్యా జ్యోతి పేరుతో పదో తరగతి చదువుకున్న గిరిజన విద్యార్థులకు రూ.10,000 ప్రోత్సాహకాలు ఇస్తామని ఇంటర్ చదువుతున్న వారికి రూ. 25000 ఇస్తామని, పోస్ట్ గ్రాడ్యుయేట్ చేసిన వారికి రూ. 1 లక్ష, ఎంపీటి హెచ్డి చేసిన వారికి రూ.5 లక్షలు ఇస్తామన్న హామీ ఇంకా అమలు కావడం లేదని వారు ప్రశ్నించారు. గిరిజన చదువుకు ఆటంకం లేకుండా ఇట్లాంటి ప్రోత్సాఖాలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా నాయకులు లక్పతి, దశరథం, హరీష్ నాయక్, వాల్య నాయక్, రమేషు ,మల్లేష్, వెంకటేష్ శ్రీను నాయక్, నరేందర్, అనితలు పాల్గొన్నారు.

# నల్లమల్ల వాసికి డాక్టరేట్ పురస్కారం...

**- పలువురు అభినందనలు, ప్రశంసల జల్లువాలు....**

**- వ్యాయామ విద్యలో పరిశోధనకు ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్... ఆరుట్ల రవికుమార్..**

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి పోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ ఆగస్టు 24:

నాగర్ కర్నూల్ జిల్లా పదర మండలం వంకేశ్వరం గ్రామానికి చెందిన ఆరుట్ల మల్లేశం అమృతమ్మల ముద్దుల కుమారుడు ఆరుట్ల రవికుమార్ కు వ్యాయామ విద్యలో పరిశోధనకు గాను ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పురస్కారం అందుకున్నారు. పాలమూరు యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సర్ లక్ష్మీకాంత్ రాథోడ్ పర్యవేక్షణలో వ్యాయామ విద్యలో "ఎఫెక్ట్ ఆఫ్ మెడిసిన్ బాల్ ఎక్సర్సైజ్ అండ్ రోప్ స్కిప్పింగ్ ఆన్ ఫిజికల్ అండ్ ఫిజియోలాజికల్ వేరియబుల్ ఎ మాంగ్ యూనివర్సిటీ లెవెల్ " అనే అంశంపై పరిశోధన గాను ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ను



ప్రకటించింది. ఉస్మానియా యూనివర్సిటీ 84 స్నాతకోత్సవ కార్యక్రమంలో ఇస్రో చైర్మన్ డాక్టర్ వి. నారాయణన్ మరియు ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ కుమార్ మోలుగరం చేతుల మీదుగా డాక్టరేట్ ను అందుకున్నారు. ప్రొఫెసర్ లక్ష్మీకాంత్ రాథోడ్ పర్యవేక్షణలో ఇంటర్నేషనల్ రీసెర్చ్ జర్నల్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ టెక్నాలజీ, లాంటి అంతర్జాతీయ జర్నల్ లో తన పరిశోధన అంశాలు ప్రచురించబడ్డాయి. ఈ సందర్భంగా తనకు సహకరించిన ప్రొఫెసర్ లక్ష్మి కాంత్ రాథోడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఆరుట్ల రవికుమార్ ఉస్మానియా యూనివర్సిటీలో మాస్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అభ్యసించారు. ప్రస్తుతం విద్యా జ్యోతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో వ్యాయామ అధ్యాపకుడిగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా వీ జే ఐ టి కళాశాల చైర్మన్ పల్లా రాజేశ్వర్ రెడ్డి , కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సృజన, అకాడమిక్ డైరెక్టర్ శ్రీలత, డీన్ పద్మజ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వెంకటాచలం మరియు ఆచార్యులు, సహాయ ఆచార్యులు పలువురు రవికుమార్ ను అభినందించారు. గ్రామస్థాయి నుండి అంచెలంచలుగా ఎదిగి ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ రావడం పట్ల మండలానికి చెందిన పలువురు విద్యావేత్తలు రవికుమార్ ను అభినందించారు.



# భారీ కొండచిలువ పట్టివేత

**-స్నేక్ క్యాచర్ కృష్ణ సాగర్**

పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:

మండల పరిధిలోని దొడగుంటపల్లి గ్రామ సమీపంలో గల సోలార్ పవర్ ప్లాంట్ లో భారీ కొండచిలువను పట్టుకున్నట్లు సాగర్ స్నేక్స్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు (స్నేక్ క్యాచర్) కృష్ణ సాగర్ తెలిపారు. సోలార్ పవర్ ప్లాంట్ లో శనివారం భారీ కొండచిలువ కనబడడంతో సెక్యూరిటీ సిబ్బంది వెంటనే పవర్ ప్రాజెక్టు మేనేజర్ వసంతరావుకు సమాచారం ఇచ్చారు. ఆయన వెంటనే వనపర్తి లోని సాగర్ స్నేక్స్ సొసైటీ అధ్యక్షులు కృష్ణసాగర్ కు సమాచారం ఇవ్వగా ఆయన వెంటనే అక్కడికి చేరుకొని భారీ కొండచిలువను అతి కష్టం మీద బంధించి ఖిల్లా ఘనపురం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మంజులకు సమాచారం ఇచ్చారు. ఆమెతోపాటు మరొకరు అటవీ శాఖ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని పామును బలిజపల్లి, జంగమయ్యపల్లి అటవీ ప్రాంతంలో సురక్షిత ప్రాంతంలో వదిలిపెట్టారు. అనంత రం కృష్ణసాగర్ మాట్లాడుతూ వర్షాలు బాగా కురుస్తున్నందువల్ల పాములు మైదాన ప్రాంతాలకు వస్తున్నాయని అలాగే సమీపంలో అటవీ ప్రాంతం ఉండడం వల్ల అడవి పందులు, కుందేళ్లు, ఇతర జంతువులను వేటాడి తినేందుకు కొండచిలువలు బయటకు వస్తున్నట్లు ఆయన తెలిపారు. రైతులు వ్యవసాయ పొలాలకు వెళ్లేటప్పుడు చాలా జాగ్రత్తగా గమనిస్తూ తమ పనులు చేసుకోవాలని సూచించారు. పాములు కనిపిస్తే వాటిని చంపకుండా తమకు సమాచారం ఇస్తే వెంటనే వచ్చి పట్టుకొని అటవీ ప్రాంతంలో వదిలిపెడతానని తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు చిలుక కుమార్, అవినాష్, ఫారెస్ట్ సిబ్బంది వంశీ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సురవరం కు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఘన నివాళి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:





సిపిఐ మాజీ జాతీయ కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి భౌతిక కాయానికి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పుష్పగుచ్ఛం వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన భార్య విజయలక్ష్మి, కుమారుడిని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ న్యాయం కోసం, ఆత్మగౌరవం కోసం సురవరం సుధాకర్ రెడ్డి ఉద్యమ జీవితం స్ఫూర్తిదాయకమని అన్నారు. పాలమూరు జిల్లాలో పుట్టి జాతీయస్థాయిలో పేరు ప్రఖ్యాతులు గడించిన సుధాకర్ రెడ్డి మన మధ్య లేకపోవడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు.